
# విధి వంచిత

కాశ్యప

**భూ** సౌందర్యాన్ని తిలకించాలని సముద్రం నుండి వెడలి వచ్చిన కెరటాలు అక్కడ బస చేసి సరోవరాన్ని ఏర్పరచాయి. ఆ సరోవరం చుట్టూ ఎత్తైన పచ్చని సరుగుడు వృక్షాలు గాలికి దయ్యాల్లా తలలూపుతున్నాయి. అందులో ఒక చెట్టుకింద చేరడానికి ప్రయత్నిస్తూ విఫలమైన ఒక బక్క చిక్కిన డెభ్బయి సంవత్సరాల వృద్ధనారికి సహాయ పడ్డాను. ప్రతి ఫలంగా నేపథ్యంలోని ఒక దీనురాలి గాధను వినిపించడానికి అంగీకరించింది. కాని ఆ గాధను తన జీవిత కాలంలో మరెవ్వరికీ తెలియబరచరాదని ప్రమాణం చేయించుకున్న మీదటే వినిపించింది.



* * *

ఆమె పేరు ఛాయ. తండ్రి బర్మాలో డాక్టరుగా పనిచేసి, బాగా సంపాదించి భార్య చనిపోవడంతో పదేళ్ళ కూతురుతో స్వదేశానికి తిరిగి వచ్చాడు. ఈ ప్రాంతంలో విశాలమైన భూ సంపదను సొంతం చేసుకున్నాడు. అందులోని పాడు బడ్డ బంగళాను రిపేరు చేసుకుని మనుగడ సాగించేవాడు. అంత పెద్ద తోట బంగళాలో వారిద్దరే ఉండేవారు. వంట కత్తె, తోట మాలి పగటి పూట పని చేసి ఇళ్ళకు వెళ్ళేవారు. వాళ్ళ యింటికి ఎవరూ ఎక్కువగా వచ్చే వాళ్ళు కారు.

సంధ్య వెలుగును చూస్తూ పదేండ్ల ఆమె, అంధకారాన్ని ఆరాధిస్తూ నలభై ఏండ్ల ఆమె తండ్రి ఏడేళ్ళు గడిపారు. ఒంటరిగా సంధ్య వెలుగు నారాధిస్తూ ఆమె సంతోషించలేకపోయినా, అంధకార జీవితానికి ఆమె తండ్రి మాత్రం బాధపడే వాడు కాదు. ఆ యింటి ప్రాంగణం దాటి బయటికి పోయేది కాదు. పోవాల్సిన అవసరం కూడ లేదు. తండ్రి అవకాశం కలుగనిచ్చేవాడు కాడు. ఎవరైనా, ఎప్పుడైనా కొత్త వారు ఇంటికి వస్తే మాట్లాడడానికి సిగ్గుపడేదా చిన్నది. అలాంటి ఆమెకు ఒక వ్యక్తితో వివాహ ప్రయత్నాలు జరిగాయి.

రవి అనే బ్రహ్మచారి ఎక్కడో ఆలూరు ఆదోని ప్రాంతాల్లో నూనె గింజల వ్యాపారం చేసేవాడు. వ్యాపార రీత్యా నైతేనేమి, అక్కడి ఎండ తీవ్రతకు విశ్రాంతి కోసం సముద్ర తీరానగల వారి పక్క నున్న గ్రామానికి వచ్చేవాడు. ముప్పై ఏండ్ల రవి ఒకనాడు వారింటికి వచ్చి, డాక్టరు గారితో పరిచయం కలిగించుకున్నాడు. చివరకు డాక్టరు, ఛాయతో అతనికి వివాహం చేయడానికి సమ్మతించాడు. వివాహ వ్యవస్థ అంటే అవగాహన లేని ఛాయ తండ్రి మాటకు సరేనంది.

ఎండలు తగ్గగానే స్వగ్రామానికి ప్రయాణం కట్టాడు. మరి కొన్ని వారాల్లోనే తిరిగి వస్తానని ఆమెకు నచ్చజెప్పాడు. కాలం త్వరితంగా దొర్లిపోయింది. మాట ప్రకారం రవి తిరిగి రాలేదు. వసంతం గ్రీష్మంగా మారింది. వివిధ ప్రాంతాల నుండి ఉత్సాహవంతులు ఆ పల్లెకు చేరుకుంటున్నారు. నభో మధ్యంలో రవి మాత్రం మణిలా వెలిగి పోతున్నాడు. కాని ఆమె హృదయాకాశంలోని రవి రాకడ మాత్రం కనిపించడం లేదు.

అవి రెండవ ప్రపంచ యుద్ధం ముమ్మరంగా సాగుతున్న రోజులు. జపాన్ వాళ్ళు విశాఖపట్నం పై బాంబు వేశారని, మద్రాసు నగరాన్ని అన్ని విధాలా రక్షించుకోవడం ప్రభుత్వ బాధ్యత అయ్యింది. రాత్రి పూట విద్యుద్దీపాలు వెలిగిస్తే కాంతి పుంజంపైకెగసి ఆ ప్రదేశంలో ఒక నగరమున్నట్లు తెలుస్తుందని 'బ్లాక్ అవుట్' విధించారు. బ్లాక్ ఔట్ అంటే రాత్రి 7 గంటల తర్వాత వీధుల్లో దీపాలు వెలిగించారు. ఒక వేళ వేయవలసి వస్తే బల్బు పైభాగానికి నల్ల రంగు పూసేవారు. వాకిళ్ళలో వెలుగు నిచ్చే బల్బులు వాడరాదు. రాత్రి 9 గంటల తర్వాత దీపాలన్నిటిని ఆర్పివేయాలి వీధుల్లో జనసంచారం నిషేధించారు. రాత్రి సినిమాలు నిలిపివేయ బడ్డాయి. మీకు విచిత్రంగా ఉంటుం దేమోకాని, గడియారాల్లో సమయం కూడా ఒక గంట ముందు ఉండేలా మార్చారు. అంటే సూర్యోదయం, సూర్యాస్త మయం దాదాపు 7 గంటలకు జరిగేవి. ఎక్కువ మంది పౌరులను మద్రాసు నగరంలో కాపురం ఉండనీయక - దాదాపు పాతిక ముప్పై మైళ్ళ దూరాన గల వల్లెటూళ్ళకు

తరలించారు.

ఇలాంటి పరిస్థితుల్లో ఒక బ్రిటిష్ పటాలం ఈ గ్రామానికి దగ్గరగా నున్న ఒక సరుగుడు తోటలో దిగింది. బ్రిటిష్ సైనిక దళంలో ఎక్కువ మంది భారతీయులే ఐనప్పటికీ, ఆఫీసర్లు మాత్రం ఇంగ్లీషువారే. వాళ్ళు యూనిఫారంలో చూడ ముచ్చటగా వుండేవారు.

ఆ రోజుల్లో సైనికులను చూడడం ఒక వింతే, కాని ఆ మార్గంలో జన సంచారం కూడ నిలిపి వేయబడింది. ఛాయ మాత్రం వారి తోట గోడ పైకెక్కి వాళ్ళను చూసేది. వాళ్ళ పెరేడు, సాయంకాలం వాళ్ళ రోల్ - కాల్ ఆనందంగా చూసేది. ఒక రోజు కొంచెం ముందుగనే వచ్చి ఆమె గోడపై కూర్చుంది. ఒక సైనికుడు శిబిరం నుండి, కాలి బాటన ఆ కాంపౌండు గోడ వైపు వస్తున్నాడు. అతను నేల వైపు చూస్తూ విచారంగా వస్తున్నాడు. ఆమె వైపు చూడకనే అలా నడుస్తూ ఆ కాంపౌండు గోడను సమీపించాడు. పొడవుగా, దృఢంగా అందంగా నున్న ఆ సైనికుడు విచారంగా ఉండడం ఆశ్చర్యాన్ని కలిగించింది. సైనికులు, వాళ్ళు ధరించే యూనిఫారంలా, ఎప్పుడూ కళ్ళల్లో కాంతులు చిందిస్తుంటారని చెప్పగా ఆమె విన్నది. గోడను సమీపించిన అతడు ఒక్కసారి తలపైకెత్తి ఒక్క క్షణమైనా ఆగకుండా వెనుదిగిరి వెళ్ళాడు.

ఆ రోజంతా ఛాయ అతన్ని గురించి ఆలోచిస్తూనే ఉండిపోయింది. ఆ మర్నాడు కూడా అతడు తలెత్తి ఆమె వైపు చూసి చిరునవ్వు విసిరాడు. పటాలంలో అందరితో కలసి మెలసి ఉన్నప్పటికి, ఒంటరిగ నున్న తల్లిని తలచుకున్నప్పుడు చాలా బాధగా ఉంటుందని - ఆమె వద్ద నుండి ఉత్తరం రాకుంటే మనసు కలత చెందుతుందని తెలియజేశాడు. ఆమెకు ఒక కోడల్ని తోడుగ చేర్చినపుడుగాని తనకు సంతోషం ఉండదని సిగ్గుపడుతూ తెలియజేశాడు. కాని యుద్ధంలో పనిచేస్తున్న సిపాయికి బిడ్డ నిచ్చే వాళ్ళెవరు?

అతని భాష తెలుగైనప్పటికీ ఉచ్చారణలో ఏదో వింత గోచరిస్తోంది. కాని అర్థం చేసుకో వీలవుతోంది. అతనిపై సానుభూతి కనపరచింది. ఆ విధంగా స్నేహం మొదలయింది.

అతని పేరు సుధాకర్. తెలంగాణా ప్రాంతం. వయస్సు ఇరవై ఐదు లోపు. చిన్నవయసులోనే సార్జంటయ్యాడు. యూనిఫారం భుజాలపై గల తెల్లని పట్టీలు నిగ నిగ లాడుతున్నాయి. ఒక పట్టీని తను కోరింది ఛాయ. అవి అతని ర్యాంకులను తెలియజేస్తాయని, శిక్ష అనుభవిస్తున్నపుడు మాత్రమే వాటిని తొలగిస్తారని వివరించాడు. ఇంకా ఎన్నెన్నో తెలియజేశాడు. అటు నిజాం ప్రభుత్వం మీద గాని, ఇటు బ్రిటిష్ ప్రభుత్వంపైన గాని అతనికి ఆసక్తి లేదు. 'భారత స్వాతంత్ర భావాలు' అతనిలో చిగురిస్తున్నట్లున్నాయి.

అతనితో ఛాయ స్నేహం సరిహద్దుల్లోనే ఉండేది. అతడెప్పుడు ఆ కాంపౌండులోనికి వచ్చేవాడు కాడు. వారి సంభాషణలు గోడకావైపు - ఈ వైపు నుండే జీవం పోసుకునేవి. ఆమెకు తెలియకనే ఆమె మనసు వాని పరమైంది.

ఇలా ఉండగా రవి తండ్రి నుండి ఆమె నాన్నకో కబురు చేరింది. రవి రాకపోవడానికి రవి నుండి ఉత్తరాలు రాకపోవడానికి కారణం ఒక్క నిముషంలో ఇట్టే పసిగట్టగలిగింది ఆమె. ఇక సుధాకర్‌ని ప్రేమించడంలో అడ్డంకులు లేవని తీర్మానించుకుంది.

వారిద్దరు ప్రతిరోజు ప్రహరీ గోడ వద్ద కలుసుకునే వాళ్ళు. ఈ సమావేశాలు సూర్యాస్తమయం తర్వాత క్యాంపునకు తిరిగి వెళ్ళడానికి విజిల్ ఊదే మధ్య కాలంలో జరిగేవి.

ఒకనాడు ఆమెను కలుసుకున్నాడో లేదో క్యాంపు వైపు నుండి విజిల్ శబ్దం వినిపించింది.

అతన్ని త్వరగా వెళ్ళమని బతిమాలింది ఛాయ.

"లేదు. నేనిప్పుడు వెళ్ళను. నీవిప్పుడే వచ్చావు. నిన్ను చూడాలని దినమంతా పరితపించాను. నిన్ను వదలి ఇంత త్వరగా ఎలా వెళ్ళేది?" అని మైకంలోలా మాట్లాడుతున్నాడు.

"ఆలస్యమైతే నీవు ఇబ్బందుల్లో పడతావు"

"బాధ లేదు. ఈ ప్రపంచంలో నేను కోరుకునేవి రెండే రెండు. ఇక్కడ నున్న ప్రేయసి దూరంగా నున్న తల్లి."

"మరి సైన్యం?"

"సైన్యమంటే నాకసహ్యం. అసలు సైన్యంలో చేరడం నాకిష్టం లేదు. నైజాములోని ఒక జాగీర్దారు బలవంతం మీద ఆ ప్రాంతంలోని యువకుల్ని సైన్యంలో చేర్పించి బ్రిటిష్ దళానికప్పగించాడు. పర్యవసానంగా అతడు 'రాయబహద్దర్' బిరుదు పొందాడు. ఈ బలవంతపు బ్రహ్మాణార్దానికి నేనెందుకు బలికావాలి? ఎవరో బ్రిటిష్ వారి కోసం నేనెందుకు యుద్ధం చేయాలి? జాగీర్దారు బిరుదు కోసం నేను ప్రాణాలర్పించాలా?" ఆవేశంగా మాట్లాడాడు. కాని ఆమె బలవంతంతో ఎంత సేపటికోగాని ఆమెను వదలి క్యాంపు వైపు వెళ్ళలేక పోయాడు.

ఆ మర్నాడు అతడు రాగానే "నీ భుజ కీర్తులేమయ్యాయి?" అంది నవ్వుతూ భుజాల వంక చూపిస్తూ. ర్యాంకు బ్యాడ్జిలేని యూనిఫారంలో ఉన్నాడు సుధాకర్.

"బాధపడకు ప్యారీ! నిన్నటి దినం క్యాంపు చేరడం ఆలస్యమైనందుకు శిక్ష విధించారు. నేనన్నిటికీ తెగించాను. ఒక్క మాట చెప్పు. మీ నాన్న నిన్ను యుద్ధంలో పనిచేసే సిపాయికిచ్చి పెండ్లి చేయడానికిష్టపడతాడా?" సూటిగా ప్రశ్నించాడు.

"లేదు. ఆ విషయాన్ని గూర్చి ఆలోచించలేము. నన్ను మరచిపో... నిన్నీ స్థితికి దిగజార్చినందుకు బాధపడుతున్నాను."

"పరవా లేదు. నీ పరిచయం తర్వాతనే ఉత్సాహంగా జీవించగలుగుతున్నాను. మా అమ్మ కూడ మనతో ఉండగలిగితే నేనెంతో భాగ్యవంతుణ్ణి. మీ నాన్న మన వివాహానికంగీకరిస్తే మా అమ్మ నీకు తోడుగా ఇక్కడనే ఉంటుంది. పరిస్థితులు బాగుండి దేవుని ధర్మాన యుద్ధం త్వరలోనే ముగిసిపోతే అందరం నైజాం చేరి స్థిరపడవచ్చు. అలా కాకుండా మీ నాన్న అంగీకరించకపోతే...." ఆలోచిస్తున్నాడు.

"మనం పారిపోదామా?"

"బ్రిటిష్, ఇండియాలో ఎక్కడున్నా పట్టి బంధిస్తారు."


"మరెలా?"

"పాండిచ్చేరిలో మా స్నేహితుని

### కలల్లో విహరించను

*నేను జీవితాన్ని చాలా స్పోర్టివ్‌గా తీసుకుంటాను... చాలా సీరియస్‌గా తీసుకుంటాను... కలల్లో విహరించే నేచర్ నాకు లేదు. అనుకున్నది వెంటనే చేసెయ్యడమే! ఆ తర్వాత నేనిలా చేశానే అని ఆలోచించను.*

*అందుకే నాకందరూ తలపొగరనుకుంటారు. ఆత్మాభిమానానికి ఎవరికిష్టమైన పేరు వాళ్ళు పెట్టుకుంటారు. ఐడోంట్ కేర్! అంటోంది ప్రీతి.*






జయశ్రీ, మహంత

# మహంత కుటుంబంలో కలతలు

అస్సాం మాజీ ముఖ్యమంత్రి ప్రఫుల్ల కుమార్ మహంత, ఆయన భార్య జయశ్రీ గోస్వామి మహంతాను కొట్టి గాయపరిచినట్లు ఇటీవల వార్తలొచ్చాయి. ఈ సంఘటనలో ఆమె ముక్కు, కళ్ళు బాగా టిబ్బతిన్నట్లు తెలిసింది. తల్లి గాయపడటం చూసి, తండ్రికి ఎదురుతిరిగిన పెద్ద కొడుకును, చిన్న కొడుకుని కూడా కొట్టారట మహంత. రాజ్యసభ మాజీ ఎంపీ కూడా అయిన జయశ్రీ, రాత్రి 11.40 గంటలకు తన భర్త తనను దారుణంగా కొట్టి హింసిస్తున్నారని, తనను రక్షించాలని సమీప పోలీస్ స్టేషన్‌కు ఫోన్ చేశారట. విషయం 'బడా'నాయకులది కాబట్టి పోలీసులు సహజంగానే తొందరపడి ఏ చర్యా తీసుకోలేదట. గాయాల చికిత్స కోసం జయశ్రీ చేరిన ఆసుపత్రికి మాత్రం వెళ్ళి ఆమెను ఎస్కార్టుతో వెంటబెట్టుకొచ్చి ఇంటి వద్ద దింపారట. మార్చి 21న ముంబాయిలో 'సంఘమిత్ర భరలి' అనే మహిళను మహంత రహస్యంగా వివాహమాడినట్లు వచ్చిన పుకార్ల గురించి తెలిసిందే. ఈ నేపథ్యంలో 'అస్సాం గణపరిషత్' (ఎజిపి) అధ్యక్షపదవికి రాజీనామా చేయాలని స్వంత గూటివారే మహంతపై ఒత్తిడి చేయడం మొదలుపెట్టారు. ప్రస్తుతం మహంత, జయశ్రీల ఘర్షణకు కారణాలు తెలియనప్పటికీ, ఆయన 'రహస్య ప్రేమాయణమే' ప్రధాన కారణమయి వుంటుందని ఆయన సన్నిహితులే అంటున్నారు. అయితే 'మహంత ప్రేమ వివాహం అవాస్తవమని, ఆ పుకార్ల కారణంగానే వారి మధ్య ఘర్షణ చెలరేగిందని ఎజిపి ప్రధాన కార్యదర్శి మొయిదుల్ ఇస్లాం బోరా చెప్పుకొచ్చారు. (నిజం నిప్పులాంటిది! అది ఎంత దాచినా దాగదు. మొయిదుల్‌కు ఈ విషయం తెలియదంటారా!)



భరలి

*(ఒ.వి)*

బంధువులున్నారు. అక్కడికి వెళ్ళదాం. నీకు రావడానికి వీలవుతుందా? ఈలోగా మీ నాన్నగారితో కూడ మన వివాహ విషయం ప్రస్తావించు? ఏ విషయం నాకు రేపు తెలియజెయ్యి."

"సరే" అని వెళ్ళిపోయింది ఛాయ.

ఆనాటి రాత్రి భోజనాల వద్ద వాళ్ళ నాన్న కాలరుద్రుడులా మండి పోయాడు.

"ఒక సిపాయితో నీవు చనువుగా ఉన్నావని తెలియ వచ్చింది. నిన్ను మీ మేనత్త ఇంటికి పంపేస్తాను. రోగం కుదురుతుంది. మీ మేనత్తకు రేపే టెలిగ్రాం ఇస్తా.

అత్తయ్య ఇల్లనగానే ఆమె గుండె ఆగిపోయింది. ఎప్పుడో చిన్నప్పుడొక సారి బర్మా నుండి రాగానే అక్కడికి వెళ్ళింది తాను అది ఒక బంధిఖానా. నరకం గుర్తుకు వస్తుంది. తలవంచుకుని మేడ పైకి వెళ్ళింది. రాత్రంతా ఆలోచించింది. కొత్త వానిని నమ్మి పాండిచ్చేరికి వెళ్ళడమా, లేక నరక కూపమైన అత్తయ్య యింటికి వెళ్ళడమా, లేదా నాన్నగారు తెచ్చిన ముక్కు మొగం తెలియని వానితో తలవంచుకుని తాళికట్టించుకోవడమా తనకేమి పాలుపోవడం లేదు. చివరకు సిపాయితో కలసి వెళ్ళడమే సబబని నిర్ణయించుకుంది.

ఆ తర్వాత సుధాకర్‌ను కలసినప్పుడు రాత్రి జరిగిందంతా తెలియజేసింది. అతడు "నీకెలాంటి భయం లేదు. మా స్నేహితుని బంధువుకొక మర పడవ ఉంది. ఆ స్నేహితుడు పడవలో మనతో కూడ వస్తానన్నాడు. అతని బంధు వొకడు పాండిచ్చేరి ప్రభుత్వంలో పెద్ద పోలీసు ఉద్యోగి. కొత్త చోట్లో మనం సుఖంగా బతకడానికి సరిపడా డబ్బు పోగుచేశాను. పడవలో చేరిం తర్వాత అంతా సవ్యంగా జరిగిపోతుంది." అని ధైర్యం చెప్పాడు ఆమె బుఱ్ఱలో మెదిలిన అల్లరి చిల్లర అనుబంధ ప్రశ్నలకు తృప్తికరమైన సమాధానాలు ఒపిగ్గా ఇచ్చాడు. దాంతో ఆమెకు దృఢమైన నమ్మకం కుదిరింది.

తండ్రి నిద్రకుపక్రమించగానే ఛాయ ఇంటి నుండి బయలుదేరి చీకటి మరుగున నడుస్తూ వెళ్ళింది. ఆ నిశి రాత్రిలో ఎవ్వరూ బయట తిరగడం లేదు. రహదారి పక్కన చెట్టుచాటున, ఎవ్వరికీ కనిపించకుండా ఆ చీకట్లో నక్కింది. ఒకటి రెండు నిముషాలున్నదో లేదో ఒక పెట్టె బండి ఆ దారిన రావడం గమనించింది. రహదారి ఖాళీ అయ్యేంత వరకు సుధాకర్ కనుపించడని ఆమె కూడ చీకటి లోనే పెట్టె బండి వెళ్ళే వరకు ఉండిపోవాలనుకుంది. కాని ఆ బండి రోడ్డు మలుపులోనే ఆగింది. అందులో నుండి ఇద్దరు వ్యక్తులు మాట్లాడుకుంటూ దిగారు. మాటలను బట్టి అందులో ఒకడు రవి అని గుర్తించింది. రెండో వ్యక్తి "లగేజి ఉందిగదా ఎలా వెళ్ళగలం? అన్నట్టు బహుమతిగా ఇవ్వాలనుకున్న వస్తువు తెచ్చావా?" అన్నాడు స్నేహితుడు.

"ఛాయ కోసం తెచ్చిందే గదా! భద్రంగా పెట్టెలో దాచాను. అది ఆమెకు తప్పక నచ్చుతుంది."

"నిజమే ఆ అందమైన వస్తువును చూసి ఏ స్త్రీ సంతోషించదు?"

"నేను ఇంత వరకు ఆమెను నిర్లక్ష్యం చేశాను. రేపు ఆమెను కలిసి నా మనసులోని మాట తెలియజేసి ఒప్పిస్తాను. కాలం గడచిన తర్వాత నేను చేసిందానికి సరేనంటాడు మా నాన్న అన్నాడు రవి. ఆ మాటలను విన్నది ఛాయ. చెంప మీద ఎవరో ఛెళ్ళున కొట్టినట్లైంది. ఎంత ఘాతకానికి తాను పాల్పడింది. అతడింకా ఏమి చెబుతాడోనని చెవులు రిక్కించి వినదలచింది. ఆ సమయంలో ఒక వ్యక్తి బండితో అక్కడికి చేరాడు. సామానంతా అందులో చేర్చి వారు ప్రయాణమయ్యారు.

రాత్రి నిర్మించుకున్న దృఢమైన కోట గోడ బీటలు వారింది. మనసులో మరలా డోలాయ మానమైంది. ఇంటికి తక్షణమే చేరడం మంచిదని మొదట్లో తలచినా సుధాకర్ వచ్చే వరకు వేచి యుండి అతనికి తన నిర్ణయం తెలిపి ఆపైన ఇంటికి వెళ్ళడం న్యాయమని నిశ్చయించుకుంది. రవి తనను నిర్లక్ష్యం చేశాడని అనడం తప్పని తనను తాను నిందించుకుంది. కాని తన ప్రేమను పొందిన వాడు. తన సహచర్యం లేక జీవితాన్ని నిస్సారంగా గడపబోయేవాడు సుధాకరేనని ఆమెకు పూర్తిగా తెలుసు. పెద్దల ద్వారా రవితో వివాహం నిశ్చయమైంది. ప్రస్తుతం అతడు తనకో బహుమతిని ప్రసాదించి గౌరవించబోతున్నాడు. ప్రేమ స్థానంలో గౌరవం అధిక ప్రాముఖ్యాన్ని పొందింది. ఇంటిలోనే ఉండి రవిని వివాహమాడి గృహిణిగా స్థిరపడి సౌఖ్యం అనుభవించడానికే తీర్మానించుకుంది.

ఒక్క క్షణం తర్వాత సుధాకరే పరుగెత్తుకుంటూ వచ్చి ఆమెను గాఢంగా కౌగలించుకున్నాడు. అతని తొలి, చివరి ఆలింగనం కూడ అదే. ఎలా చెప్పాలో తెలియక మథనపడి చివరకు తన ఉద్దేశం మార్చుకున్నానని, సుధాకర్‌తో రావడానికి అంగీకరించడం లేదని అస్పష్టంగా తెలియజేసింది. అతడు కూడ ఆమె ఉద్దేశాన్ని మార్చుకొమ్మని బలవంతపరచలేదు. సుధాకర్ బయల్పరచిన విశాల భావాలు, అతనిపై గౌరవాన్ని ఇనుమడింపజేశాయి. అంతేగాక రవితో తన వివాహాన్ని గురించిన అభిప్రాయాన్ని దృఢపరచుకుంది. తన దౌర్భాగ్యాన్ని నిందించుకున్నాడేమోగాని 'ఆమె విషయం'లో అనుచితంగా ప్రవర్తింపలేదు. సుధాకర్‌ని - అతని భద్రత కోసం సైన్యం నుండి పరారి కావద్దని అభ్యర్థించింది.

అతడు ఒకడే అయి ఉండిన పక్షంలో తిరిగి పటాలానికి వెళ్ళియుండేవాడేమో. కాని, అతని సిపాయి స్నేహితుడు రేవు వద్ద సుధాకర్ కోసం వేచి యున్నాడు. తన కోసం స్నేహితుడు కూడ ప్రమాదాన్ని కొని తెచ్చుకున్నాడు. ఈ సందిగ్ధ సమయంలో మరల సైన్యం చేతుల్లో చిక్కుకునేకంటే, పరారై అజ్ఞాతంగా బతకడమే మేలు. బాగా ఆలోచించి "నా స్నేహితుని విశ్వాసాన్ని నిర్మూలించలేను" అని స్థిరంగా చెప్పాడు. అతడు రేవు వైపు నడచి వెళ్ళాడు. అతడు వెళ్ళిన దిక్కున నడక సవ్వడి వినవచ్చినంత మేరకు వేచి యుండి నిరాశతో అడుగులో అడుగు వేసుకుంటూ ఇంటికి మరలింది.

సద్దు లేకుండా ఇంటిలో ప్రవేశించి పడకపై చేరింది. ఆ నాటి కాళ రాత్రి నెలా గడిపిందో... ఆ మర్నాటి ఉదయం మిద్దె మెట్ల దగ్గరే తండ్రి ఎదురయ్యాడు.

"రవి వచ్చాడమ్మా!" అన్నాడు. తలెత్తి చూసింది. ఎండ సూటిగ కండ్లల్లో పడింది.

రవి ఆమెకు ఇవ్వదలచిన బహుమానాన్ని రంగు కాగితంలో చుట్టిన ఒక పెట్టెలో నుంచి తెచ్చాడు. తెరచి చూసింది. అది ప్రశస్తమైన బెల్జియం అద్దం. వెండి చట్రంలో బిగించబడి ఉంది. అందంగానే ఉంది. కాని ఏ మాత్రం ఉత్సాహం చూపలేక మౌనం వహించి, మర్యాద కోసం అభివందనం చేసింది ఛాయ.

తండ్రి సమ్మతితో ఇద్దరు బయటకు నడచి వెళ్ళారు. నడచినంత దూరం రవే మాట్లాడుతున్నాడు. ఆమె మౌనంగా వింటోంది బలవంతపు చిరునవ్వుతో.

"అద్దం నచ్చిందా? తప్పక నచ్చి ఉంటుంది. ఆడవాళ్ళు భర్త నైనా చూడకుండా గడపగలరేమో కాని తెల్లవారి లేచింది మొదలు అద్దం చూడకుండా మాత్రం గడపలేరు" రవి విసిరిన ఈ కుళ్ళు జోకుకు స్పందించి బలవంతంగా చిరునవ్వు విసిరింది ఛాయ. అది ఆసరాగా తీసుకుని "ఛాయా! నేనొక పెద్ద చిక్కులో ఇరుక్కున్నాను. బయట పడాలంటే నీ సహాయం కావాలి" అన్నాడు. ఛాయా ఆశ్చర్యంగా అతని వైపు చూసింది.

"ఆ రహస్యమేదో ఇప్పుడే క్లుప్తంగా వివరిస్తాను" ఆందోళనగా మొదలు పెట్టాడు.

"నిజానికి నాకు ఇదివరకే వేరొకరితో సంబంధం ఉంది. ఆ అమ్మాయిని రహస్యంగానే పెళ్ళి చేసుకున్నాను. కాని నీతో వివాహం జరిపించాలన్నది మా నాన్న అభిలాష. నే నామెకు ద్రోహం చెయ్యలేను. పైగా నీతో వివాహం నాకు సమ్మతం కాదు. నిజానికి నిన్ను నేను మనస్ఫూర్తిగా ప్రేమించడం లేదు. మా నాన్నగారు రేపు ఇక్కడకు



పెళ్ళి విషయాలు చర్చించడానికి వచ్చినపుడు నన్ను వివాహ మాడడం నీకిష్టం లేదని నువ్వు స్పష్టంగా చెప్పాలి. మన వివాహం జరగకుండా చూడాలి. ఆ తర్వాత నెమ్మదిగా ఆ అమ్మాయి విషయం నాన్నకు నచ్చ జెప్పి ఆ అమ్మాయిని వివాహ మాడుతాను. నీ సహకారం లేకుంటే రెండు నిండు జీవితాలకు కాలం నిండుతుంది." అని ప్రాధేయ పడ్డాడు. ఆమె ఏమి జవాబిచ్చిందో తెలియదుగాని, రవితో ఆమె వివాహం నిలచి పోయింది.

కొన్నాళ్ళ పాటు గృహ నిర్బంధంలోనే గడిపింది ఛాయ. ఒక నాడు ఉదయం తన పాత మార్గాన కాంపౌండు గోడ వద్దకు యాంత్రికంగా నడచి వెళ్ళింది. అలవాటుగా పటాలం వైపు చూసింది. ఏదో హడావిడి జరుగుతున్నట్లు గ్రహించింది. మరింత బాగా చూడడానికి గోడ ఎక్కింది. ఇంతలో తుపాకి శబ్దాలు వినిపించాయి. కీచుగా శబ్దం చేస్తూ గోడ మీద నుండి దబ్బున తోటలో పడింది. అంతలో అక్కడకు వచ్చిన ఆమె తండ్రి ఆమెను ఇంటి లోనికి తీసుకుని వెళ్ళి పరిచర్యలు చేశాడు. కొన్ని వారాల వరకు ఆమె బతుకుతుందనే నమ్మకం కూడ లేక పోయింది. కాని క్రమంగా కోలుకుంది.

ఆనాటి సంఘటన కొద్ది కొద్దిగ గుర్తుకు తెచ్చుకుంది.

"సుధాకర్, అతని సిపాయి స్నేహితుడు ఆ రాత్రి రేవుకు వెళ్ళి మరపడవలో పాండిచ్చేరికి బయలుదేరారు. కాని సముద్రంలోని ఆటుపోట్లతో దారి తప్పి తెల్లవారి ఝామున మసక వెలుగు కనుపించే పట్టణాన్ని చూసి, పాండిచ్చేరి చేరినట్లు భావించి సంతోషంగా హార్బరుకు కొద్ది దూరంలో పడవను ఆపించారు. అది మద్రాసు నగరం. తీరంలో గస్తీ తిరుగుతున్న రక్షణ సిబ్బంది వారిని నిర్బంధించి వారి పటాలాని కందజేశారు. సైన్యం నుండి పరారై నిర్బంధించబడిన ఖైదీలకు సైనిక న్యాయస్థానం విధించే మరణ శిక్షే వారికీ అమలు జరుపబడింది. వారి సమాధుల వద్ద ఎలాంటి గుర్తులు కూడ వేయబడలేదు.

## ఎంజాయ్‌మెంట్

*అప్పుడప్పుడూ హాస్యనటులకు ఇలాంటి అవకాశం లభిస్తుంది.*

*బాలీవుడ్ భామలతో సరదా సన్నివేశం, సరస సన్నివేశం బోనస్‌గా లభిస్తుంటాయి. ఇలాంటి సందర్భాల్లో యూనిట్ సభ్యులేకాదు బ్రహ్మానందంతో బాటూ ఆశాసైనీ కూడా ఎంజాయ్ చేస్తోంది.*

*(ప్రేక్షకులూ ఎంజాయ్ చెయ్యాలి కదా!)*

* * *

"ఆమె ప్రేమతో విధి దోబూచులాడుకొంది. ఫలితంగా ఇద్దరి నిండు జీవితాలు బలియయ్యాయి. ఆ తర్వాత కొద్ది కాలానికి ఆమె తండ్రి మరణించాడు. ఆమె అవివాహితగానే మిగిలిపోయింది. ప్రతి నిత్యం ఆమె సుధాకర్ సమాధి వద్దకు చేరి ఆ ప్రదేశాన్ని శుభ్రం చేసి పూలుంచి నమస్కరించేది తనని క్షమించమని వేడుకుంటూ" అని కథ పూర్తి చేసింది.

"కళ్ళకు గట్టినట్లు వినిపించిన ఈ వివరాలు మీకెలా తెలిశాయి. అన్నట్లు ఆ విధివంచిత ఇప్పుడెక్కడుంది?" అడిగాను. కాస్సేపాగి "ఆమె ఎవరో కాదు - నేనే!" అని నా చేతుల్లో ఒరిగిపోయింది. డాక్టరు వచ్చేలోగా ఆమె ప్రాణ వాయువు అనంత విశ్వంలో కలిసిపోయింది. ఆ ప్రణయిని కథను వినిపించకపోతే కృతఘ్నుడనవుతాను. వినిపిస్తే ఆమెకు చేసిన ప్రమాణం?

అన్నట్టు ఆమెకిచ్చిన ప్రమాణాన్ని నేను అతిక్రమించడం లేదు గదా! ❋